పత్రికాప్రకటన కాకినాడ రూరల్, 5.10.2017

ఆటవికుడి నుండి ఆదర్శ సమాజ నిర్థేశకుడిగా ఎదిగిన మహర్షి వాల్మీకి జీవితం, రచనలు యుగయుగాలుగా జాతికి స్పూర్తి నిస్తున్నాయని కాకినాడ రూరల్ శాశన సభ్యులు పిల్లి అనంత లక్ష్మి సత్యన్నారాయణ మూర్తి తెలిపారు.

గురువారం ఉదయం కాకినాడ రూరల్ మండల ప్రజాపరిషత్ సమావేశ మందిరంలో మహర్షి వాల్మీకి జయంతిని రాష్ట్ర వేడుకలుగా జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జాయింట్ కలెక్టర్-2 జె.రాధాకృష్ణమూర్తి అధ్యక్షత వహించగా, కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పిల్లి అనంత లక్ష్మి సత్యన్నారాయణ మూర్తి ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. కార్యక్రమంలో మా తెలుగుతల్లి ప్రార్ధనా గీతాలపన అనంతరం అతిధులు జ్యోతి ప్రజ్వలన చేసి మహర్షి వాల్మీకి చిత్రపటానికి పూలమాలలు అలంకరించి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిధి, ఎమ్మెల్యే అనంతలక్ష్మి మాట్లాడుతూ ఆటవికుడి నుండి మహర్షిగా ఎదిగిన వాల్మీకి జీవితం స్పూర్తిగా వెనుకబడిన తరగతులు, అట్టడుగు వర్గాల ప్రజలు ఆర్ధిక, సామాజిక, విద్యా రంగాలలో పురోగమించాలని రాష్ట్ర ప్రభుత్వం మహర్షి వాల్మీకి జయంతిని 2014 నుండి రాష్ట్ర పండుగగా ఏటా నిర్వహిస్తోందన్నారు. కుల వృత్తులను ప్రోత్సహిస్తూ, వెనుకబడిన తరగతుల ప్రజల అభ్యున్నతికి రాష్ట్ర ప్రభుత్వం కోట్లాది రూపాయలతో అమలు చేస్తున్న పలు సంక్షేమ, ఉపాధి కార్యక్రమాలు ఈ వర్గాలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అందరి ముఖాలలో చిరునవ్వు, జీవితాల్లో ఆనందం తొణికిసలాడే పేదరిక రహిత సమాజ సాధనే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమన్నారు.

సభాధ్యక్షులు జాయింట్ కలెక్టర్-2 జె.రాధాకృష్ణ ముర్తి మాట్లాడుతూ కృషి ఉంటే మనుషులు రుషులౌతారని నిరూపించిన వాల్మీకి త్రేతాయుగంలోనే నీతి, విలువలతో కూడిన ఆదర్శ సమసమాజాన్ని తన రచనలలో మనకు సూచించారన్నారు. జ్యోతీబాఫ్రూలే, మహాత్మాగాంధీ, బి.ఆర్.అంబేత్కర్, జగజ్జీవన్‌రామ్ వంటి ఎందరో మహానుభావులు అణగారిన వర్గాలకు సామాజిక గౌరవాన్ని కల్పించేందుకు చేసిన ఉద్యమాలకు, సంస్కరణకు వాల్మీకి ప్రవచించిన ఉత్తమ సమాజ భావనలే మార్గదర్శకంగా నిలిచాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వ విజన్‌లు, మిషన్‌ల మౌళిక లక్ష్యం కూడా సమసమాజ సాధనేని, కుల, మత రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేద్దామన్నారు.

బిసి కార్పొరేషన్ ఈడి యం.జ్యోతి బిసి సంక్షేమం కొరకు ప్రభుత్వం అమలుచేస్తున్న పధకాలను గురించి వివరించి, వీటిని లక్ష్యిత వర్గాలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. బిసి కార్పొరేషన్ లబ్దిదారులకు కౌశల్ గోదావరి కార్యక్రమం ద్వారా వృత్తి నైపుణ్యాలలో శిక్షణా కార్యక్రమాలను జిల్లాలో నిర్వహిస్తున్నామన్నారు.

అలాగే పురప్రముఖులు పిల్లి సత్యన్నారాయణ మూర్తి, వై.మాలకొండయ్య, బిసి సంక్షేమ సంఘాల నేతలు బి.మోహన్, మాకిరెడ్డి భాస్కర గణేష్‌బాబు, విష్ణు ప్రసంగించగా, జిల్లా బిసి సంక్షేమ అధికారి చినబాబు వందన సమర్పణ చేశారు. కార్యక్రమంలో జడ్‌పి కో ఆప్టెడ్ సభ్యులు మట్టా ప్రకాష్‌గౌడ్, జడ్‌పిటిసి కాకరపల్లి సత్యవతి చలపతిరావు తదితరులు పాల్గొన్నారు.

(సమాచార శాఖచే జారీ)...

APRO-P